భారత రాజ్యాంగం పవిత్ర గ్రంథం

క్లుప్తంగా

నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా రామలింగేశ్వర్

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా పి.వి.రామలింగేశ్వర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న కె. లక్ష్మీ శివజ్యోతి మాతృ శాఖ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కర్నూల్ నగరపాలక సంస్థలో అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న రామలింగేశ్వర్‌ను గుంటూరు అదనపు కమిషనర్‌గా బదిలీపై వచ్చారు. డిప్యూటీ కమిషనర్‌గా డి. వెంకటలక్ష్మి నియమితులయ్యారు. ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న బి. శ్రీనివాసరావు సీడీఎంఏ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో విజయవాడలో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న విజయలక్ష్మిని గుంటూరుకు ప్రభుత్వం బదిలీ చేసింది.

రేపు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గుంటూరు మెడికల్: అరండల్‌పేట 11వ లైనులోని ఆర్య సమాజంలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం గుంటూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా అందిస్తారని పేర్కొన్నారు. ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మానసిక వ్యాధుల విభాగంలో సెమినార్ హాలు ప్రారంభం



గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో మానసిక వైద్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ ప్రశంసించారు. నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 6 లక్షలతో నిర్మించిన మానసిక చికిత్స వ్యాధుల సెమినార్ హాలును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మానసికంగా ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య సమాజంలో 30 నుంచి 40 శాతానికి పైగా ఉందని, వారి కోసం పోస్టులను ప్రభుత్వం పెంచుతోందని తెలిపారు. పీజీ వైద్య విద్యార్థుల కోసం విభాగం హెచ్‌వోడి డాక్టర్ ఉమాజ్యోతి, డాక్టర్ వడ్డాది వెంకట కిరణ్ నాట్కో ట్రస్టుతో సంప్రదింపులు చేసి నూతన సెమినార్ హాలును నిర్మించారని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం నాట్కో ట్రస్టు అందిస్తున్న సేవలు మరువలేమని పేర్కొన్నారు. మానసిక రోగులకు చికిత్స నిమిత్తం ముఖ్య పాత్ర పోషించే ఈసీటీ పరికరం కోసం గదిని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. డాక్టర్ మాధురి ప్రియ రోగుల సహాయకుల కోసం స్టూల్స్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మానసిక వైద్య విభాగం హెచ్‌వోడి డాక్టర్ నీలి ఉమాజ్యోతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వడ్డాది వెంకట కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ సాయి కృష్ణ, నాట్కో వైస్ చైర్మన్ నన్నపనేని సదాశివరావు, సమన్వయకర్త యడ్లపాటి అశోక్ కుమార్, సివిల్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ బత్తుల వెంకటసతీష్ కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీజేపీ విజయ సంకల్ప యాత్ర

గుంటూరు మెడికల్: బీజేపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ వల్లూరు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ విజయసంకల్ప యాత్ర శుక్రవారం స్థానిక చంద్రమౌళీనగర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద ప్రారంభమైంది. లక్ష్మీపురం, అశోక్ నగర్, పండరీపురం, కోబాల్ట్ పేట, అంకమ్మ నగర్ మీదుగా ఏటీ అగ్రహారంలో ముగిసింది. ముఖ్య అతిథులుగా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల రామకృష్ణ, నగర అధ్యక్షుడు తోట రామకృష్ణ, కార్యదర్శులు... పాల్గొన్నారు. తెలుగు గణతంత్ర దినోత్సవ సందర్భంగా... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం అభివృద్ధి చెందిందని, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. పాదయాత్రలో... కార్యక్రమంలో... పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముస్తఫా ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

పట్నంబజారు: భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు పవిత్ర గ్రంథం లాంటిదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా చెప్పారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలో ఎమ్మెల్యే కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని ఆయా డివిజన్‌లలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాలను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చూపిన బాటలో నడుస్తూ రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. స్వాతంత్ర్య భారతవనిని గణతంత్ర రాజ్యాంగంగా మార్చింది రాజ్యాంగమేనని స్పష్టం చేశారు. మహనీయుని ఆలోచనలు ఆయుధంగా చేసుకుని సీఎం వై.ఎస్.జగన్ పలు కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ పవిత్ర గ్రంథ రూపకర్తలను అనుక్షణం స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం వారికి గౌరవం ఇస్తోందని తెలిపారు. దానిలో భాగంగానే అంబేడ్కర్ స్మృతివనంతోపాటు, ప్రపంచంలోనే అతిపెద్దదైన విగ్రహాన్ని ఆవిష్కరించారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు, పలు కార్పొరేషన్‌ల చైర్మన్లు, డైరెక్టర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

కుల, మత, ప్రాంతాలకతీతంగా అభివృద్ధి ఫలాలు

గుంటూరు మెడికల్: సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెస్తూ కుల, మత ప్రాంతాలకతీతంగా అభివృద్ధి చేస్తోందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి పేర్కొన్నారు. గణతంత్ర వేడుకల్ని పురస్కరించుకొని స్థానిక లక్ష్మీపురంలోని గుంటూరు జిల్లా ల్యాబ్, ఎక్సరే ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు మెరుగైన సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. మారుమూల ప్రజలకు కూడా సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ఉన్నాయని డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అనంతరం డీఎంహెచ్‌ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి, కార్యదర్శి శ్రీహరి, కృష్ణ,లక్ష్మణ్, అయూబ్ ఖాన్, బాబ్జి, ఆళ్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆలోచన విధానం స్ఫూర్తిదాయకం

నెహ్రూనగర్: అంబేడ్కర్ ఆలోచన విధానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎస్సీ వెల్ఫేర్ సెక్రటరీ జనరల్ మేడిద బాబూరావు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అంబేడ్కర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు బడుగు, బలహీన వర్గాల వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఐజాక్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో....

సాధారణ పౌరుడికి కావాల్సిన అన్ని హక్కులు, స్వాతంత్ర్యాలను రాజ్యాంగం కల్పించిందని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకాని రోడ్డులోని సంఘ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సుబ్బయ్య, రమణ, మస్తాన్, భవానీ, ప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో వేడుకలు

గుంటూరు మెడికల్: లాలుపురం రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకల్ని జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి ఆయన మాట్లాడారు. మోదీ ప్రధాని అయ్యాక భారత దేశం అభివృద్ధి చెందిందన్నారు. ప్రపంచ దేశాల్లో దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టుబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, భీమినేని చంద్రశేఖర్, పాలపాటి రవికుమార్, చరక కుమార్ గౌడ్, వెలగలేటి గంగాధర్, పద్మనాభం, తోట రామకృష్ణ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో గణతంత్ర వేడుకలు

గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు, సిబ్బందికి ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ గోవింద నాయక్, డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ బత్తుల వెంకట సతీష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ చింతలపూడి నాగేశ్వరరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ కె.ఆశా సజని, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్, మినిస్టీరియల్ స్టాఫ్ యూనియన్ నాయకులు ప్రేమజ్యోతి బాబు, గన్నేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో వేడుకలు

పాత గుంటూరు : గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.రవికాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రవికాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్యంతో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించినప్పుడే మంచి ఫలితాలు సాధిస్తామని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లాలోని ఐదు డిపోల్లో ఉత్తమ పనితీరు కనబరచిన 40 మంది సిబ్బందికి అవార్డ్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉప సహాయ సీఎంఈ నర్రా శ్రీనివాసరావు, గుంటూరు1, 2 డిపో మేనేజర్లు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు

=== జిన్నా టవర్ సెంటర్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆతుకూరి నగేష్, కార్యదర్శులు అన్నా పూర్ణచంద్రరావు, గొల్లపూడి వెంకట రాంబాబు, సభ్యులు పబ్బిశెట్టి చిరంజీవి, మొగిలి సతీష్‌కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

కొరిటెపాడు(గుంటూరు): నగరంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలుచోట్ల జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జెండా వందనం చేశారు.

➡ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జాతీయ పతాకాన్ని బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ఉద్యోగులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. అంబేడ్కర్ చూపిన బాటలో పయనిస్తూ దేశ ప్రగతికి పాటు పడాలని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో టి.కృష్ణవేణి, జయలక్ష్మి, ఫణి, బాలాజీ పాల్గొన్నారు.

➡ గుంటూరు మార్కెట్ యార్డు ఆవరణలో చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యార్డు ఇన్‌చార్జి ఉన్నత శ్రేణి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు, యార్డు వైస్ చైర్మన్ షేక్ మాబు సుభాని, మిర్చి దిగుమతి సంఘం అధ్యక్షుడు లేళ్ల పెద అప్పిరెడ్డి, నాయకులు కుర్రి సాంబిరెడ్డి, అధికారులు శివారెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

➡ గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ(జీడీసీఎంఎస్) ఆవరణలో జీడీసీఎంఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలు మరువరాదని తెలిపారు. కార్యక్రమంలో జీడీసీఎంఎస్ జిల్లా బిజినెస్ మేనేజర్ డి.హరిగోపాలం, కార్యాలయం మేనేజర్ కె.శ్రీనివాసరావు, నిజాంపట్నం మండలం రైతు సలహా మండలి చైర్మన్ వై.మదన్‌మోహన్ పాల్గొన్నారు.

➡ స్థానిక కొరిటెపాడు మెయిన్ రోడ్‌లోని ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో 75వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. బ్యాంక్ డైరెక్టర్ బి.వెంకట రమణారావు, జోనల్ మేనేజర్ సుబ్రమణ్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కోట బుల్లికుమార్, డైరెక్టర్లు, ఏడు బ్రాంచీల మేనేజర్లు, అధికారులు, సిబ్బంది, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

➡ జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్నా వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు గౌతంప్రసన్న, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

➡ గుంటూరు కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్‌లో ఆ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్ పతాకాన్ని ఆవిష్కరించారు. బ్యాంక్ డైరెక్టర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, ఫాతిమా, తదితరులు

గొప్ప రాజ్యాంగం భారత దేశపు ఘనత

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగం మన దేశపు ఘనత అని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో శుక్రవారం ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు విలువైన సేవలు అందించాలని ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీరాణి, పెదకాకాని శాఖ గ్రంథపాలకుడు వేముల విజయకుమార్ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్న సందర్భంగా వారిని అభినందించారు. ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జేసీ రాజకుమారి



జెండా వందనం చేస్తున్న జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము



డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మిని సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు



జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న వనమా నరేంద్రకుమార్, బీజేపీ నేతలు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

ప్రపంచంలోనే దేశ రాజ్యాంగం అత్యుత్తమం

నెహ్రూనగర్: ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యుత్తమని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. రాజ్యాంగంలోని హక్కులతో పాటు బాధ్యతలను కూడా పౌరులు తెలుసుకోవాలని సూచించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ఎన్.టి.ఆర్. మున్సిపల్ స్టేడియంలో జెండాను ఎగురవేశారు. నగరపాలక సంస్థ జాతీయ స్థాయిలో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించడంలో కీలకపాత్రధారులైన ప్రజారోగ్య, యూజీడీ కార్మికులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అంబేడ్కర్ నాయకత్వాన రూపొందించుకున్నామని తెలిపారు. నగర మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా దేశ ప్రజలకు హక్కులను కల్పించిన భారత రాజ్యాంగం అమలు ప్రతి ఒక్కరికీ ముఖ్యమైన రోజని తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ అంబేడ్కర్ కృషి ఫలితంగానే దేశంలో వెనుకబడిన వర్గాలు ఉన్నత స్థానాలకు రాగలిగారని పేర్కొన్నారు. తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ భిన్న జాతులు, మతాలు, భాషలు, సంస్కృతుల, కులాలు ఉన్నా భారత దేశంలో నేటికీ సమైక్యంగా కొనసాగుతున్నాం అంటే అందుకు అంబేడ్కర్ ఆధ్వర్యంలో రాసిన రాజ్యాంగమే కారణమని తెలిపారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్ల మార్చ్ ఫాస్ట్, ఉత్తమ సేవలు అందించిన సచివాలయ కార్యదర్శులు, కార్మికులకు ఉత్తమ సేవా పురస్కార పత్రాలు, నగరపాలక సంస్థ ఉద్యోగుల క్రీడాపోటీల విజేతలకు షీల్డ్‌లను అందించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ సుందరరామిరెడ్డి, సిటీప్లానర్ ప్రదీప్ కుమార్, సీఎంవోహెచ్ డాక్టర్ ఆశా, ఎంహెచ్‌వో మధుసూదన్, మేనేజర్ శివన్నారాయణ, కార్పొరేటర్లు, విభాగ అధికారులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ కావటి, ఎమ్మెల్యే ముస్తఫా, కమిషనర్ కీర్తి చేకూరి



నర్సింగ్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ప్రజా రవాణా అధికారి రవికాంత్



జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న చాంబర్ సభ్యులు

దేశ రక్షణలో రాజీలేని ధోరణిలో భారత సైన్యం



హిందూ కళాశాలలో మాజీ సైనికుడు సయ్యద్ సాధిక్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాద్

గుంటూరు ఎడ్యుకేషన్: దేశ రక్షణ, భద్రతలో భారత సైన్యం రాజీలేని ధోరణి అవలంబిస్తుందని మాజీ సైనికుడు సయ్యద్ సాధిక్ పేర్కొన్నారు. మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పార్లమెంటుపై ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారత సైన్యం చేసిన ''ఆపరేషన్ పార్లమెంట్'' లో భాగస్వామ్యం వహించి, రెండు చేతుల్ని కోల్పోయిన సయ్యద్ సాధిక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకు సైన్యం చేపడుతున్న చర్యలు, గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులకు సైనిక రంగంలో గల అవకాశాలను తెలియజేశారు. ఈసందర్భంగా సయ్యద్ సాధిక్‌ను కళాశాల యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్, కళాశాల ఎన్‌సీసీ అధికారులు జె. వెంకటేశ్వరరావు, డాక్టర్ ఏ.మంజుశ్రీ, డాక్టర్ సీహెచ్ నవీన్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితర పాల్గొన్నారు.

అవగాహన సంస్థ కార్యాలయంలో వేడుకలు

లక్ష్మీపురం: భారత దేశాన్ని సమైక్యంగా ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాజ్యాంగం దోహదపడుతోందని విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ల ప్రసాదరావు అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమర యోధుల జీవిత చరిత్రను వక్తలు వివరించారు. త్యాగధనుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. కార్యక్రమంలో సాహితీవేత్త ఎ.నారాయణ, ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, రాజశేఖర్, సాయిబాబ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

అలరించిన గాత్ర కచేరీ

పాత గుంటూరు: లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ త్యాగరాజ స్వామి 177వ ఆరాధన మహోత్సవాలలో భాగంగా శుక్రవారం సంస్థ కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో ఔత్సాహిక కళాకారుల గాత్ర, వాయిద్య లఘు కచేరీలు ఆహూతుల్ని అలరించాయి. సాయంత్రం గాత్ర సంగీత సభలో బెంగళూరు సోదరులు విద్వాన్ ఎం.బి.హరిహరన్, ఎస్.అశోక్ త్యాగరాజ కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. అనంతరం సంస్థ సభ్యులు కళాకారుల్ని సత్కరించారు.

